## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.06.08.2018.**

## స్నాచింగ్ దొంగతనానికి పాల్పడిన మూడు కేసులలో నిందితునకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.1,000/- జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.139,169,173/2012 సెక్షన్ 382 ఐ.పి.సి** కేసులో నిందితుడైన గుంటూరు జిల్లా, తెనాలికి చెందిన కొడాలి గోపీ కృష్ణ అలియాస్ గోపి అలియాస్ జాంటి(29)కు ఈ రోజు అనగా ది.06.08.2018న 2వ అడిషినల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఋజువైనందున నిందితునకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమాన విధించడం జరిగింది.

విచారణలో... పై నిందితుడు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో ది.03.03.2012వ తేది రాత్రి సుమారు 02.30 గంటల సమయంలో కోరరామయ్య వీధిలో నివసిస్తున్న బీరం అనిత ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఇంట్లోకి చోరబడి నిద్రిస్తున్న మహిళ మెడలోని బంగారు గొలుసు మరియు సెల్‌ఫోన్‌ను దొంగిలించాడు.

కృష్ణలంక, తారపేట, హైయత్ ఖాన్ వీదికి చెందిన ఎలుగుల కల్పన, ది.11.03.2012వ తేది తెల్లవారు జామున 05.30 గంటల సమయంలో బండిట్ నెహ్రూ బస్టాండ్ వద్ద జంగారెడ్డి గూడెం వెళ్ళు బస్సులు ఆగు ఫ్లాట్‌ఫారం దగ్గర నిలిచుని ఉండగా పై నిందిగుడు ఆమె మెడలోని బంగారపు నల్లపూసల గొలుసు దొంగిలించాడు.

కృష్ణలంక, యనమలకుదురుకు చెందిన నల్లపాటి మంజులత, ది.18.03.2012వ తేది రాత్రి 07.00 గంటలకు రేపల్లి నుండి విజయవాడ బస్టాండ్‌లో బస్సు దిగి తన ఇద్దరు పిల్లలతో నడుచుకుంటూ వస్తుండగా పై నిందితుడు వెనుకనుండి వచ్చి ఆమె మెదలోని బంగారు నల్లపూసల గొలుసును దొంగిలించాడు.

ఈ క్రమంలో భాదితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ కేసులు నమోదు చేసి, సిసిఎస్ పోలీసు వారికి పంపగా సిసిఎస్ పోలీస్ వారు నిందితుడిని అరెస్ట్ చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన గుంటూరు జిల్లా, తెనాలికి చెందిన కొడాలి గోపీ కృష్ణ అలియాస్ గోపి అలియాస్ జాంటి(29)పై కేసు నిరూపించ బడటంతో, ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున శ్రీమతి ఆర్.గీత గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, ఏడుగురు సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, 2వ అఢిషినల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి జి.రాజేశ్వరీ గారు, ఈ రోజు అనగా ది.06.08.2018న నిందితునికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.1,000/లు జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---